వేలిమి బంగారానికి మెరుగుపెట్టిన శరీరఛాయ; పొద్దు తిరుగుడు పువ్వులాంటి గుండ్రని మొహం; సామర్లకోట సంపెంగ మొగ్గలాంటి ముక్కు; ఆకర్షణ వలయంలోకి ఆహ్వానించే అందమైన కళ్ళు.

సాధారణ సగటుకు మించిన ఎత్తు ఆ ఎత్తుకు సరిపడిన లావూ. లేత లావణ్యానికి ప్రతీకగా అనిపించే వక్షోజాలు, ఆనన సౌందర్యానికి తాయిత్తులా విల్చిన విలువుబొట్టూ.




బొడ్డు కిందకు కట్టిన ఓరియంటల్ డిజైన్ టెర్కోసా కలావ్ చీర. ఆ చీర రంగుకు మ్యాచయ్యే 'లో' నెక్ జాకెట్టు. చేతులకు గాజులూ, కాళ్ళకు చెప్పులూ. ముప్ఫైతిక ముందున్న జీవితాన్ని ధైర్యంగా ఎదుర్కోగల ధీమాతో బస్సులో అడుగుపెట్టిన ఆమెను రెప్పార్పకుండా చూసిన మాణిక్యమ్మ మనస్సు ఎందుకో మంచిభావంతో జవజవలాడింది.

చేతిలో సూట్‌కేసు పట్టుకున్న ఆమె నేరుగా సీటు నంబరు వెతుక్కుంటూ మాణిక్యమ్మ పక్కకే వచ్చి కూర్చుంది. మాణిక్యమ్మ హృదయం క్షణంలో సగంసేపు అనిర్వచనీయమైన ఆనందానికి గురైంది.

"ఎందాక ?"

"హైదరాబాద్. మీరు ?"

"హైదరాబాదే !"

ఆమెతో పరిచయాన్ని పెంచుకొనేందుకు దాదాపు ఆరున్నర దశాబ్దాల వయస్సుగల మాణిక్యమ్మ తహతహలాడింది.

సరైన టయానికే బస్సు సాగారింది.

"మీ పేరేమిటి?"

"శ్రీలక్ష్మి."

"హైదరాబాద్‌లోనే వుంటారా?"

"ఆఁ!"

"అక్కడ...."

"మా వారికి ఉద్యోగం."

"ఎందులో?"

"ఉస్మానియా హాస్పిటల్లో డాక్టరు...."

"అబ్బా! ఆమెది ఎంత అదృష్టం! ఈ రోజుల్లో డాక్టరు భార్య కావడం ఆడదానికి పూర్వజన్మలో ఎంత సుకృతం చేసుకొని వుండాలో! ఎన్ని గుళ్ళూ, గోపురాలూ కట్టించి పుణ్యం సంపాయించి వుండాలో! తన వూళ్ళో చెట్టుకింద సూరయ్య కూతుర్ని కూడా పదెకరాలు, పదిహేనువందల తులాల బంగారం, లక్ష యాభై వేల రూపాయల నగదు కట్నంతో ఒక డాక్టరు కిచ్చి పెళ్ళి చేశారు. ఆ పిల్ల వూళ్ళో స్కూలు చదువును కూడా దాటించలేదు. ఆ పిల్ల అదృష్టంతో ఆ డాక్టరు అమెరికా వెళ్ళాడు. మూడునెల్ల తర్వాత ఆ పిల్ల కూడా అమెరికా వెళ్ళింది. ఆ పిల్ల తొలికాన్పుకు అక్షరం ముక్కరాని సూరయ్యా, ఆయన పెళ్ళాం సూరమ్మా అమెరికా వెళ్ళి మూడునెల్లు అంగ రంగ వైభవంగా దేశంకానిదేశం చూసొచ్చారు" అనుకొంది మాణిక్యమ్మ.

"మీరూ హైదరాబాద్‌లోనే వుంటారా?" అంది శ్రీలక్ష్మి ముసలావిడ్ని ఉడికిద్దామనే ఉద్దేశంతో.

"లేదమ్మా! మా అబ్బాయి తెలుగు అకాడమీలో ఉద్యోగం చేస్తున్నాడు. చూసొద్దామని. ఎమ్మే చదివాడు. మూడేళ్ళపాటు కాలేజీలో లెక్చరర్‌గిరీ కూడా చేశాడు. ఏదో సంబంధం వుందంటే చూద్దామని.... వాడ్ని డక్టరీ చదివించాలని పోరుకాడాను. నా మాట వింటేనా? ఎధవ ఎమ్మే చదివి. తెల్లకాగితాల్ని నలుపు చేసే వుద్యోగంలో జొరబడ్డాడు. జీతం బాగానే వస్తుందనుకో! మా వూళ్ళో మూడెకరాల మెరక భూమి కూడా వుంది. పసుపూ, అరటి.

దీపావళి సందర్భమున
మా మిత్రులకు,
మా నిర్మాతలకు
మా హృదయపూర్వక
శుభాభివందనములు

★

"శ్రీ రాజా
పిక్చర్స్"
(ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్)

5/152-A ఆంజనేయస్వామి
గుడి వీధి
కడప - 516 001
(ఆం. ప్ర.)

ఫోన్ : 2899

★

రాయలసీమ ఎగ్జిబిటర్ల
ప్రదర్శనకు సిద్ధంగా
వున్న మా చిత్రాలు :

1. చిక్కడు దొరకడు
2. బాగ్దాద్ గజదొంగ
3. ప్రజానాయకుడు
4. మహామంత్రి తిమ్మరుసు
5. ఖడ్గవీర
6. పంజరంలో పసిపాప
7. ప్రైవేటు మాస్టారు
8. అన్నదమ్ములు
9. షోకిల్లారాయుడు
10. మరో ధర్మరాజు

## రక్షకులు

ఈ అక్షరాలు
కాగితాలను తినేస్తున్నాయ్
ఈ సిరా
కలం గొంతు కోసేస్తున్నది
ఈ కంచెలు
సుష్టుగ భోంచేస్తున్నాయ్
ఈ చంద్రుడు
వెన్నెల హరిణాన్ని
గుచ్చిగుచ్చి తింటున్నాడు
ఈ సూర్యుడు
పడమటి కొండకు నిప్పెట్టి
తూరుపు ను తన్ని తగలేశాడు.

—ఎస్. మునిసుందరం

మిరపా — ఏం వేసినా లగాయించి పండుతాయి. మావాడి పెళ్ళి కుదిరితే అయిందాకా అక్కడే వుంటాను. లేదా మూడ్రోజుల్లో వచ్చేస్తా." అంది మాణిక్యమ్మ.

చీకటిని చీల్చుకుంటూ బస్సు వేగంగా పోతోంది.

"మీదే వూరసలు?"

చెప్పింది శ్రీలక్ష్మి.

"ఎంతదాకా చదువుకున్నావు?"

"బి. ఎస్సీ."

ఆసక్తికొద్దీ, అలవాటు ప్రకారం, కాలక్షేపం కోసం శ్రీలక్ష్మి వివరాలను అప్పుడప్పుడు జరిపిన సంభాషణ మధ్య సేకరించింది. ఆమెది మధ్య తరగతి రైతు కుటుంబం. తండ్రికి రైసు మిల్లుంది. అన్నయ్య వ్యవసాయమూ, మిల్లు వ్యవహారాలూ చూసుకుంటాడు తమ్ముడు సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నాడు. ఆమెకు పెళ్ళయి రెండేళ్ళయిందట. శ్రీనగర్ కాలనీలో మంచి డాబా అద్దెకు తీసుకొని వుంటున్నారట. అద్దె తొమ్మిదొందలట. భర్త బాగా కలిగిన కుటుంబం నుంచి వచ్చాడట. పైసా కట్నం లేకుండా పెళ్ళి చేసుకున్నాడట. తానంటే ఎంతో ప్రేమగా, ఆప్యాయంగా, ఆదరంగా, అభిమానంగా వుంటాడట. పిల్లా పాపా ఇంకా లేరట. సూచనలు కూడా ఉన్నట్టు చెప్పలేదు. ఇంట్లో డెకొలాం జంట మంచాలు, వాటిపై డన్‌లప్ పరుపులు, కాయిల్ స్ప్రింగ్... బారిచేదై యింగ్ బెడ్‌షీట్లు, డయనోరా టి. వి; ఫోమ్ సోఫాసెట్టు, ఫ్రెజిడీర్, రైస్ కుక్కర్, బోలెడంత సీలు సామాన్లూ, పద్మినీ కారూ .... ఎన్నెన్నో ఉన్నాయని, అన్నీవున్నవాళ్ళకు హైదరాబాద్ జీవితం భూతల స్వర్గంలా వుంటుందనీ శ్రీ లక్ష్మి చెప్పగా మాణిక్యమ్మ విని, మనస్సులో ఆమె అదృష్టానికి అనేక రకాలుగా అబ్బురపడిపోయింది. తమ కుటుంబాన్ని గురించీ, పిల్లల్ని గురించీ, ఆస్తిపాస్తుల్ని గురించీ, ఊళ్ళోఉన్న పరువు ప్రతిష్ఠల్ని గురించీ మాణిక్యమ్మ ఓబుసుపోక ఏకరువు పెట్టింది.

సూర్యాపేట దాటినాకగానీ అటు శ్రీలక్ష్మి, ఇటు మాణిక్యమ్మా కునుకు తీయలేదు.

తెల్లవార అయిదున్నరకు బస్సు హైదరాబాద్ చేరుకుంది.

శ్రీలక్ష్మి ముందుగా దిగిపోయింది.

అబ్బాయి రావడం ఆలస్యమైతే, అయిదు నిముషాలదాకా మాణిక్యమ్మ బస్సు స్టాండులోనే నిలబడింది. అబ్బాయి వచ్చాక ఆటోలో గాంధీనగర్ వెళ్ళింది మూడు గదుల అద్దె ఇంట్లోకి.

ఆరోజు సాయంకాలమే అబ్బాయివెంట కాబోయే కోడల్ని చూడటానికి చిక్కడపల్లి రిక్షాలోవెళ్ళింది మాణిక్యమ్మ. ముందుగానే అబ్బాయి చెప్పాడు— పిల్ల అందంగా వుంటుందనిన్నీ, డి. పి. ఐ. ఆఫీసులో యు.డి.సీ గా పనిచేసే తన స్నేహితుని చెల్లెలనీ, వాళ్ళు కడుబీదవాళ్ళు కాబట్టి కట్నం ఏమీ ఇచ్చుకోలేరనీ, పిల్ల స్కూలు ఫైనలు వరకే చదివిందనీ, టైపు లోయర్ ప్యాసైందనీ, మాణిక్యమ్మ నిశ్శబ్దంగా తలాడించింది.

చిక్కడపల్లిలో నాలుగు గొందుల చివర ఓ చిన్న పోర్షను, రేకులు వేసిన రెండు గదులు. ఆ ఇంటిని చూడగానే గేదెలచావడి జ్ఞప్తికొచ్చింది మాణిక్యమ్మకు రెండు చెక్క కుర్చీలు వున్నాయి. ఇంట్లో సామానేమంతలేదు. యజమాని బీదరికానికి ఆనవాలుగా వుందా ఇల్లు.

పెళ్ళికూతురు వచ్చి ఎదురుగా కూర్చునేందుకు మరో కుర్చీ లేదు. సాధారణమైన అలంకరణతో సాదాగ వచ్చి ఎదురుగా నిలబడింది పెళ్ళికూతురు కలవి బరువుతో తలదించుకుని

ఆమెను చూడగానే మిన్ను విరిగి మీద పడ్డట్టు స్తబ్ధురాలైంది మాణిక్యమ్మ.

ఆమె ఎవరో కాదు— రాత్రి బస్సులో మాణిక్యమ్మ పక్కనే కూర్చుని ప్రయాణం చేసిన శ్రీలక్ష్మి !